

కళా సిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ వస్త్రాలను కొనుగోలు చేస్తున్న మహిళలు

కళాసిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్.. 10వరకు

హైదర్‌నగర్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను ధరించాలని చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కళా సిల్క్ నిర్వాహకులు వికాస్‌జైన్ అన్నారు. కూకట్‌పల్లి హెచ్ఎంటీహిల్స్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన కళా సిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. స్టాల్‌లో ఉన్న చీరలు, ఇతర వస్త్రాలు అభిరుచులకు అనుగుణంగా ఉన్నాయి. అన్ని వర్గాల వారికి నచ్చే విభిన్న రకాల వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. దేశంలోని సిల్క్ వస్త్ర ఉత్పత్తి కేంద్రాలకు చెందిన కార్మికులు హస్త కళాకారులు నేరుగా ఈ ఎగ్జిబిషన్ ద్వారా తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వచ్చేనెల 10తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు.

● ట్యాంకర్ కోసం ఎదురు చూపులు



కేపీహెచ్‌బీ ప్రాంతంలో తాగునీటి ట్యాంకర్ల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. ఏ గల్లీలో ఎప్పుడు చూసినా ఏదో ఒక ట్యాంకర్ కన్పిస్తోంది. మహా శివరాత్రి పర్వదినాన నాలుగో రోడ్డులో ఒకవైపు ప్రైవేటు ట్యాంకర్, మరోవైపు జలమండలి నీటి ట్యాంకర్లు దర్శనం ఇచ్చాయి. వేసవికి ముందే ఇలా ఉందంటే రానున్న మార్చి, ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి పరిస్థితి ఎలా ఉండనుందో ఊహించుకోవచ్చు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి).

జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ ఆధ్వర్యంలో మార్చి 9న జర్నలిస్టు కుటుంబాలకు ఫ్రీ హెల్త్ మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు ఓ ప్రకటనలో తెలిపారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు మార్చి 5వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. గుండె, కిడ్నీ, లివర్, బోన్స్, క్యాన్సర్, గైనిక్ ఇలా సుమారు రూ.30వేలు విలువ చేసే వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.40, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.20, గోబిపువ్వు రూ.18, దొండకాయ రూ.40, చిక్కుడుకాయ రూ.45, గోరుచిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.17, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.21, కీర రూ.18, దోసకాయ రూ.28, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.34, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.43, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.35, నిమ్మకాయలు రూ.40-50, మునగకాయలు రూ.08-10, పచ్చిబఠాణి రూ.35, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.180, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.160, చింతపండు రూ.140, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.75, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.60, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



మూసాపేట్‌లోని కైతలాపూర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన జనజాగరణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు. అభిషేకం చేస్తున్న శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి. *- కూకట్‌పల్లి (ఆంధ్రజ్యోతి)*



బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్‌లో శివరాత్రి వేడుకలు

శాంతిసరోవర్‌లో వేడుకలు

రాయదుర్గం,ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి బ్రహ్మకుమారీస్‌లో శివరాత్రి పర్వదినం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం నిర్వహించిన వేడుకల్లో రుద్రాక్షలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



కూకట్‌పల్లి శివాలయాల్లో శివుడ్ని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



పూజల్లో కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి బండిరమేశ్‌తో కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు



ఆస్‌బెస్టస్‌కాలనీలోని ఆలయంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణను సత్కరించిన కాలనీవాసులు



శివాలయంలో నందీశ్వరుడి చెవిలో తన కోర్కెను చెప్పుకుంటున్న యువతులు

శంభో.. శివశంభో..



ఫతేనగర్ శివాలయంలో పూజల్లో కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్‌రెడ్డితో యూత్ కాంగ్రెస్ నాయకులు

- శివనామస్మరణలతో మార్మోగిన దేవాలయాలు
- భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు
- బారులు తీరిన భక్తులు

కూకట్‌పల్లి, బాలానగర్/ఓల్డుబోయినపల్లి/ఫతేనగర్, కేపీహెచ్‌బీకాలనీ, అల్లాపూర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని డివిజన్‌ల శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగిపోయాయి. తెల్లవారు జామునుంచే భక్తులు తమ కుటుంబ సభ్యులతో ఆలయాలకు పోటెత్తారు. పురాణాల ప్రకారం.. మాఘమాసం బహుళ చతుర్దశి రోజున ముక్కంటి శివలింగంగా ఆవిర్భవించిన విశేషమైన రోజు కావడం, ఏడాది కాలం శివారాధన చేసిన ఫలితం శివరాత్రి ఒక్క రోజు పూజతో ఫలిస్తుందని నమ్మిన భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో క్యూకట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాల వద్ద రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పలికే భక్తులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలు దర్శన మిచ్చాయి.

పాతశివాలయంలో..

కూకట్‌పల్లిలోని పాతశివాలయం, దీనబందూ కాలనీ భక్త మార్కండేయ ఆలయాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభిషేకాలు నిర్వహించారు. శివునికి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆస్‌బెస్టస్‌కాలనీ శ్రీసీతారామసాయి లింగేశ్వరాలయంలో ఉదయం నుంచే భక్తులు శివయ్య దర్శనం కోసం బారులు తీరారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ అధ్యక్షుడు శివకేశ్వర్ తెలిపారు. కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణను సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరేశ్‌తోపాటు కాలనీ సభ్యులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి పాతశివాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండిరమేశ్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు రమేశ్, కృష్ణవేణి, వాసు, మేఘనాథ్ పాల్గొన్నారు.



ఓల్డుబోయినపల్లి శివాలయంలో శివలింగానికి పాలాభిషేకం చేస్తున్న భక్తురాలు

అల్లాపూర్‌లో

మహా శివరాత్రి సందర్భంగా అల్లాపూర్ డివిజన్ మరియు మోతీనగర్ పరిసర దేవాలయాల్లో బుధవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, పారాయణాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పర్వతనగర్‌లోని పర్వతవర్ధిని ఆలయం, వివేకానందనగర్‌లోని ఆలయాల సమూహంలో, తులసినగర్ అమ్మవారి ఆలయం, గాయత్రినగర్‌లోని హరిహరాది క్షేత్రం దేవాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా కోలాహలం ఉదయం నుంచే మొదలవగా, రాత్రి ఇంకా ఎక్కువ సందడి ఉండనుందని ఆలయ ప్రతినిధులు తెలిపారు.



హరిహరా క్షేత్రంలో పూజలు చేసిన కార్పొరేటర్ సతీష్‌గౌడ్



బాలానగర్ మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి దంపతులు



బాలానగర్ శివాలయంలో పూజల్లో ఫిషర్‌మెన్ కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీకాలనీలో..

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తజనం శైవ క్షేత్రాలకు పోటెత్తారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ డివిజన్ల పరిధిలోని శివయ్యను దర్శించుకొని అభిషేకాలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.



వసంతనగర్‌లో విశ్వనాథ ఆలయంలో పూజల్లో పాల్గొన్న జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ తదితరులు

చిన్ననాటి నుంచే వేదాలు నేర్పించాలి: సత్యవాణి

మియాపూర్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): చిన్ననాటి నుంచే చిన్నారులకు వేదాలు నేర్పిస్తే వాదాలు ఉండవని ధర్మపురి క్షేత్రం ట్రస్టీ భారతీయం సత్యవాణి అన్నారు. బుధవారం మియాపూర్ దీప్తిశ్రీనగర్ శ్రీధర్మపురిక్షేత్రంలోని జ్యోతిర్మయి ఆత్మలింగేశ్వరుని దుర్గామల్లేశ్వరిస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే మహాన్యాస రుద్రాభిషేకంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరంపర సంస్థ గుడిగంటల కార్యక్రమంలో భాగంగా నృత్య ఉల్లాసం పేరుతో ప్రముఖ నాట్యకళాకారుడు ప్రవీణ్‌కుమార్ కళాబృందంచే ఆధ్యాత్మిక నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ పూర్వ అధ్యక్షుడు రాఘవరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక శ్లోకాల పఠనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ, అంతరించిపోతున్న దేవాలయాలు అధ్యాత్మిక సంస్కృతికి పూర్వవైభవం తీసుకురావడానికి పరంపర సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాత్మిక వేత్తలు, భక్తులు పాల్గొన్నారు.





'నృత్య ఉల్లాసం' కార్యక్రమానికి జ్యోతి ప్రజల్వన చేస్తున్న రాఘవరెడ్డి, సత్యవాణి, కళాకారుల నృత్యప్రదర్శన

శిల్పారామంలో నాట్యాంజలి





మాదాపూర్‌లోని శిల్పారామంలో కళాకారుల నృత్యప్రదర్శన

మాదాపూర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మాదాపూర్‌లోని శిల్పారామంలో బుధవారం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ద నాట్య కళా సమంతి సుధామాల, వాణి రమణ, రేణుక ప్రభాకర్, చంద్రశేఖర్, భరణి, నళిని ఆధ్వర్యంలో నాట్యాంజలి నిర్వహించారు. శివస్తుతి, భోశంబో, రవాణా కృత శివతాండవం, శంకర్ గిరిజన పతి, కాలభైరవవాష్టకం తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను కట్టిపడేశారు.

చికిత్సపొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

కవాడిగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దోమలగూడ ఎస్ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...... ఈనెల 10వ తేదీన పెట్రోలింగ్‌లో భాగంగా పోలీస్ సిబ్బంది అటుగా వెళ్తుండగా ట్యాంక్‌బండ్‌పై కొందరు గుమిగూడి ఉండటం గమనించారు. పెట్రోలింగ్ సిబ్బంది అక్కడకు చేరుకొన్నారు. 25 సంవత్సరాల వయస్సు గల ఓ గుర్తుతెలియని యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఉన్నాడు. గుర్తుతెలియని యువకుడు రోడ్డు దాటే క్రమంలో యువకుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లుగా స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు గాయపడిన యువకుడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు దోమలగూడ పోలీసులకు గాని లేదా ఫోన్ నెంబర్ 9849563715లో తెలియజేయాలని ఎస్ఐ కె.శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ కేసును దోమలగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతిచెందిన గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీమార్చురీకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కవాడిగూడ, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి, పోలీసులకు తెలిపారు. దీంతో గాంధీనగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు. ఎస్‌బీఐ కాలనీలోని హాస్టల్ బాల్కనీలోకి నిద్రపోవడానికి వచ్చిన గుర్తుతెలియని యాచకుడు వచ్చి రెండు రోజుల క్రితమే మృతి చెందాడు. హాస్టల్‌లో బాల్కానీకి ఎవరూ వెళ్లకపోవడంతో అతన్ని ఎవరూ చూడలేదు. మంగళవారం మధ్యాహ్నం తరువాత దుర్వాసన రావడంతో హాస్టల్ నిర్వాహకులు గాంధీనగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ నర్సింహా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని క్లూస్‌టీం రప్పించి వివరాలు సేకరించారు. అతని ఆచూకీ తెలిసిన వారు గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌లో గానీ లేదా ఫోన్ నెంబర్ 87126 60145లో సమాచారం అందించాలని ఆయన కోరారు.

వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యం



సుజాత (ఫైల్)

చందానగర్, ఫిబ్రవరి, 26 (ఆంధ్రజ్యోతి): వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇందిరనగర్‌లో నివాసం ఉండే మున్నూరు నర్సింహులు తల్లి సుజాత (65).చందానగర్ జవహర్‌నగర్ కాలనీలోని అమ్మనాన్న వృద్ధాశ్రమంలో సుజాత ఉంటుంది. మంగళ వారం సాయంత్రం 4.30 గంటలకు ఆశ్రమం నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నర్సింహులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కేపీహెచ్‌బీలో యువకుడు..



మహేష్

హైదర్‌నగర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీలో నివాసం ఉండే మేఘావత్ మహేష్ (22) ఈనెల 25వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన అతని సోదరుడు మహేష్ కనిపించక పోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో అతడు తన స్నేహితులను విచారించాడు. అయినా ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ప్రయాణికురాలి పుస్తెలతాడు చోరీ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గుర్రంగూడకు చెందిన లోకేష్‌చారి కుటుంబసభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకట్రాది ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి కాచిగూడకు వస్తున్నారు. గద్వాల రైల్వే స్టేషన్ వద్ద తన భార్య మెడలోని 23 గ్రాముల బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దొంగలు తస్కరించారు. దీంతో లోకేష్‌చారి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

శివపార్వతుల కల్యాణం

మహా శివరాత్రిని పురస్కరించుకొని కూకట్‌పల్లి దీనదండ్ కాలనీ, మారేడ్‌పల్లిలోని సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. *- కూకట్‌పల్లి (ఆంధ్రజ్యోతి)*



కూకట్‌పల్లిలోని దీనదండ్ కాలనీలో శివపార్వతుల కల్యాణం



కూకట్‌పల్లిలోని దీనదండ్ కాలనీలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



దీనదండ్ కాలనీలో శివపార్వతుల కల్యాణం



మారేడ్‌పల్లి సుబ్రమణ్య దేవాలయంలో పూజలు


ఆల్విన్‌కాలనీలో శివలింగానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


కూకట్‌పల్లి గ్రామం పాత శివాలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు


యోగేశ్వరస్వామి దేవాలయంలో భక్తుల సందడి


చందానగర్‌లోని శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ముఖ కవచం, నాగభరణం అందజేస్తున్న అనిల్‌కుమార్, శరిష్మ దంపతులు

అంతా శివమయం

శైవ క్షేత్రాలకు శివరాత్రి శోభ ● బారులు తీరిన భక్తులు.. శివనామ స్మరణలతో మార్మోగిన ఆలయాలు


పూజల్లో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు


మియాపూర్ జేపీఎన్‌నగర్‌లోని శివాలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్


లక్ష్మీనరసింహస్వామికి విశేష అభిషేకం


నంది వాహనంపై ఆదిదంపతుల ఊరేగింపు

భెల్‌కాలనీ, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని భెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ పరిసర ప్రాంతాల్లో గల శైవక్షేత్రాలు, ఆలయాలు శివభక్తుల జనసందోహంతో పోటెత్తిపోయాయి. రామచంద్రాపురం, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు శివాలయాలను సందర్శించారు. భెల్ కాలనీలో గల యోగేశ్వరస్వామి దేవస్థానంలో మూడురోజుల క్రితం ప్రారంభమైన మహోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి మన్యు సంపుటిత మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర భైరవ హోమం, సామూహిక సహస్ర బిల్వార్చనలు, నిత్యపూజ హోమాలు, లింగోద్భవ దివ్యమూలికారసాభిషేకం విశేషపూజలు జరిగాయి. తెల్లవారుజామున 5 గంటలనుండే భక్తుల తాకిడి అధికమవ్వగా దాదాపు 25వేల మంది ఆలయానికి వచ్చారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు పూజలు చేశారు. దేవాలయ ప్రధాన అర్చకుడు దత్తుశర్మ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో యాగశాలలో విశేషహోమాలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చనలు జరిగాయి. వేద పాఠశాల విద్యార్థులు రుద్ర పారాయణం పఠించారు. ఎంఐజీ కాలనీ.. భెల్ ఎంఐజీకాలనీలోగల రామాలయం, దాసాంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలోని శివాలయంలో విశేషపూజలు జరిగాయి. పోచమ్మ తల్లి ఆలయంలో లింగోద్భవ కాలంలో ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు జరిగాయి.

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పూజలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం శివరాత్రి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని శ్రీ భ్రమరాంభ మల్లికార్జునస్వామి దేవాలయం, ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, ఇన్‌స్పెక్టర్ నర్సింహతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మహాశివరాత్రి రోజు అతి పవిత్రమైనదని శివుడికి అత్యంత ఇష్టమైనరోజు, శివరాత్రి రోజు ఉపవాస దీక్షలతో జాగారంతో వేడుక చేసుకుంటారని తెలిపారు.

శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో...

గచ్చిబౌలి, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని అన్ని డివిజన్లలోని శివసాయి క్షేత్రాలు హరహర నామస్మరణలతో మార్మోగాయి. భక్తులు ఉదయం నుంచి తరలివచ్చి దేవదేవున్ని దర్శించుకున్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ లింగంపల్లిలో శివాలయంలో, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ మసీద్‌బండలోని శివాలయంలో పూజలు చేశారు. తారానగర్, గచ్చిబౌలి, నల్లగండ్ల, మసీద్‌బండ ప్రాంతాల్లోని ఆలయాలలో భక్తులు పూజలు చేశారు.

చందానగర్ పరిధిలో..

చందానగర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని పలు శైవక్షేత్రాల్లో భక్తిశ్రద్ధలతో విశేష పూజలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని భవానీశంకరాలయం, హుడాకాలనీ శివాలయం, లింగంపల్లి శివాలయం, వేముకుంట శివాలయం ఆలయాల్లో పూజలు చేశారు. ఉపవాస దీక్షలతో ఓం నమోశివాయ.. నామస్మరణతో మార్మోగాయి

శివయ్యకు ముఖ కవచం,నాగభరణం

చందానగర్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ సాయిబాబా ఆలయం ప్రాంగణంలోని శివాలయంలో అనిల్‌కుమార్, శరిష్మలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివస్వామికి ముఖ కవచం, నాగభరణంను అలయ అర్చకులు విరేశం శర్మకు అందజేశారు. కార్యక్రమంలో అలయ ఫౌండర్ చైర్మన్ యు.వి.రమణమూర్తి, సభ్యులు గున్న జైపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.

మియాపూర్ జేపీఎన్‌నగర్‌లో...

మియాపూర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): మియాపూర్ జేపీఎన్‌నగర్, ప్రశాంత్‌నగర్‌లోని శివాలయాల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పార్టీనాయకులు, స్థానికులు, ఆలయాల కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా మియాపూర్, మదీనగూడ, హఫీజ్‌పేట, మాదాపూర్‌లోని శివాలయాలు కిటకిటలాడాయి.

సాయిదత్తగణతి ఆలయంలో...

రాయదుర్గం,ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ పూజల్లో పరిసర కాలనీల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


మాదాపూర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు


కొండాపూర్‌లోని శివాలయంలో స్వామివారికి పాలాభిషేకం చేస్తున్న నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్


రుద్రపారాయణం పఠిస్తున్న వేద విద్యార్థులు


గచ్చిబౌలి టెలికాంనగర్‌లో సాయిదత్త గణపతి ఆలయంలో..


కళా సిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ వస్త్రాలను కొనుగోలు చేస్తున్న మహిళలు

కళాసిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్.. 10వరకు

హైదర్‌నగర్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయాలను ప్రతిబింబించే చేనేత వస్త్రాలను ధరించాలని చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కళా సిల్క్ నిర్వాహకులు వికాస్‌జైన్ అన్నారు. కూకట్‌పల్లి హెచ్‌ఎంటీహిల్స్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన కళా సిల్క్ మెగా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. స్టాల్‌లో ఉన్న చీరలు, ఇతర వస్త్రాలు అభిరుచులకు అనుగుణంగా ఉన్నాయి. అన్ని వర్గాల వారికి నచ్చే విభిన్న రకాల వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. దేశంలోని సిల్క్ వస్త్ర ఉత్పత్తి కేంద్రాలకు చెందిన కార్మికులు హస్త కళాకారులు నేరుగా ఈ ఎగ్జిబిషన్ ద్వారా తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. వచ్చేనెల 10తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు.


పీజేఆర్‌నగర్‌లోని రాజరాజేశ్వరీ సమేత సుందరేశ్వర స్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న జేరిపెటి జైపాల్

సుందరేశ్వరస్వామి ఆలయంలో పూజలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా పీజేఆర్‌నగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరీ సమేత సుందరేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ చైర్మన్ జేరిపెటి జైపాల్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి సత్యనారాయణ, సెక్రటరీ యూత్ కాంగ్రెస్ రూబేన్ ప్రదీప్, డివిజన్ అధ్యక్షుడు రాజాచారి, నాగరాజు, విజయ్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

హైదర్‌నగర్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్‌లో సత్యవేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు. అనంతరం స్థానికులకు చల్లని మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, నగరంలో రోజురోజుకు ఎండలు పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి చలివేంద్రాలు దోహదం చేస్తాయన్నారు. మహాశివరాత్రి రోజు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, పురేందర్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, కాశినాథ్‌యాదవ్, సత్యవేద ఫౌండేషన్ మేనేజర్ విజయకుమార్, శేరిలింగంపల్లి పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎడ్వర్డ్ రౌస్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేత

దుండిగల్ ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్‌ఫండ్.. ఆపదలో ఉన్న వారికి సంజీవిని లాంటిదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటకు చెందిన నవీన్‌కుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఎల్‌ఓసీ పత్రాలను భూపతిరెడ్డి కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్‌ముదిరాజ్, విజయ్ గౌడ్, సురేష్ పాల్గొన్నారు.

చిన్ననాటి నుంచే వేదాలు నేర్పించాలి: సత్యవాణి



'నృత్య ఉల్లాసం' కార్యక్రమానికి జ్యోతి ప్రజల్వన చేస్తున్న రాఘవరెడ్డి, సత్యవాణి, కళాకారుల నృత్యప్రదర్శన

మియాపూర్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): చిన్ననాటి నుంచే చిన్నారులకు వేదాలు నేర్పిస్తే వాదాలు ఉండవని ధర్మపురి క్షేత్రం ట్రస్టీ భారతీయం సత్యవాణి అన్నారు. బుధవారం మియాపూర్ దీప్తిశ్రీనగర్ శ్రీధర్మపురిక్షేత్రంలోని జ్యోతిర్మయి ఆత్మలింగేశ్వరుని దుర్గామల్లేశ్వరిస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే మహాన్యాస రుద్రాభిషేకంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరంపర సంస్థ గుడిగంటల కార్యక్రమంలో భాగంగా నృత్య ఉల్లాసం పేరుతో ప్రముఖ నాట్యకళాకారుడు ప్రవీణ్‌కుమార్ కళాబృందంచే ఆధ్యాత్మిక నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ పూర్వ అధ్యక్షుడు రాఘవరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక శ్లోకాల పఠనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ, అంతరించిపోతున్న దేవాలయాలు ఆధ్యాత్మిక సంస్కృతికి పూర్వవైభవం తీసుకురావడానికి పరంపర సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, భక్తులు పాల్గొన్నారు.


పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

శివరాత్రి సందర్భంగా పూల ధరలకు రెక్కలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి సందర్భంగా కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, సుచిత్రా, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్, షాపూర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పండ్లు, పూల ధరలు విపరీతంగా పెరిగాయి. మూర రూ. 20లు లభించే పూల ధర, రూ.30 నుంచి 40 వరకు పెరిగాయి. ఉపవాసం ఉన్న ప్రజలు పండ్ల ధరలను చూసి, కొనుగోలు చేసే విషయంలో ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డజన్ రూ.50లకు లభించే అరటిపండ్లు రూ.80లు, కేజీ యాపిల్ రూ.200 నుంచి రూ.250, ద్రాక్షపండ్లు కేజీ రూ.60నుంచి 100 రూపాయలకు చేరింది. దీంతో కొనుగోలుదారులు పండ్లను కూడా కొనలేని స్థితిలో ఉన్నామని వినియోగదారులు చెబుతున్నారు.


ఈటలను కలసిన రజకసంఘం నాయకులు

రజకుల సంక్షేమానికి సహకరిస్తాం: ఈటల

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): దోబీఘాట్‌లో మౌలిక వసతులు కల్పించాలని కుత్బుల్లాపూర్ మడేలా రజక సేవా సంఘం సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను విన్నవించుకొన్నారు. సర్వే నంబర్ 79/1లో గత ప్రభుత్వం రజకుల సంక్షేమానికి ఎకరా స్థలాన్ని కేటాయించిందన్నారు. ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసుకొన్నామని, దోబీఘాట్‌లో కమ్యూనిటీహాల్‌ను రజక వృత్తిదారుల అవసరాల నిమిత్తం మంజూరు చేయించాలని కోరారు. ఆయన స్పందిస్తూ త్వరలోనే ఎంపీ నిధుల నుంచి మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు చంద్రం, ప్రధాన కార్యదర్శి మణిగొండ శంకర్, సంఘం సభ్యులు సింగారం మల్లేష్, రాములు పాల్గొన్నారు.



మాదాపూర్‌లోని శిల్పారామంలో కళాకారుల నృత్యప్రదర్శన

శిల్పారామంలో నాట్యాంజలి

మాదాపూర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మాదాపూర్‌లోని శిల్పారామంలో బుధవారం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ద నాట్య కళాసమంతి సుధామాల, వాణి రమణ, రేణుక ప్రభాకర్, చంద్రశేఖర్, భరణి, నళిని ఆధ్వర్యంలో నాట్యాంజలి నిర్వహించారు. శివస్తుతి, భోశంభో, రవాణా కృత శివతాండవం, శంకర్ గిరిజన పతి, కాలభైరవవాష్టకం తదితర అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను కట్టిపడేశారు.



బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్‌లో శివరాత్రి వేడుకలు

శాంతిసరోవర్‌లో వేడుకలు

రాయదుర్గం,ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి బ్రహ్మకుమారీస్‌లో శివరాత్రి పర్వదినం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం నిర్వహించిన వేడుకల్లో రుద్రాక్షలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.


శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేస్తున్న భక్తులు

వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యం


సుజాత (ఫైల్)

చందానగర్, ఫిబ్రవరి, 26 (ఆంధ్రజ్యోతి): వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇందిరనగర్‌లో నివాసం ఉండే మున్నూరు నర్సింహులు తల్లి సుజాత (65).చందానగర్ జవహర్‌నగర్ కాలనీలోని అమ్మనాన్న వృద్ధాశ్రమంలో సుజాత ఉంటుంది. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు ఆశ్రమం నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నర్సింహులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కేపీహెచ్‌బీలో యువకుడు..


మహేష్ (ఫైల్)

హైదర్‌నగర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీలో నివాసం ఉండే మేఘావత్ మహేష్ (22) ఈనెల 25వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన అతని సోదరుడు మహేష్ కనిపించక పోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో అతడు తన స్నేహితులను విచారించాడు. అయినా ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): గుల్‌మొహర్ పార్కు కాలనీ 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుల్‌మొహర్ పార్కు, నేతాజీనగర్, జీహెచ్‌ఎంసీ కార్యాలయం, హాలిండ్ కంపెనీ ఆర్‌డీపీ అపార్ట్‌మెంట్స్‌లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

● 11కేవీ సాయిఐశ్వర్య విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎంఐజీ, హెచ్ఐజీ, చిత్రపురికాలనీ, సాయిఐశ్వర్య అపార్ట్‌మెంట్స్‌లో విద్యుత్ సరఫరా ఉండదు.


కుత్బుల్లాపూర్‌లో జరిగిన శివాలయ పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు


బౌరంపేటలోని ఆలయంలో శివలింగానికి పూజలు బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి


శివునికి భక్తితో నమస్కరిస్తున్న యువతులు


శివ లింగానికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, నాయకులు

హరహర మహాదేవ శంభో శంకర

భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు • క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

జోన్‌బృందం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దేవాలయాల పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తెల్లవారు జాము నుంచే శివయ్యకు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం భక్తుల రద్దీ పెరగడంతో శివాలయాలు కిక్కిరిసిపోయాయి. క్యూ లైన్‌ల వద్ద చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ప్రజా ప్రతినిధులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయంత్రం పూజలు అనంతరం ఉపవాసం వదిలారు. రాత్రి లింగోద్భవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.


ఆలయంలో పోటెత్తిన జనం


నల్లగుట్ట శివాలయంలో భక్తులు


క్యూలో వేచి ఉన్న భక్తులతో మదన్‌గౌడ్


శ్రీదుర్గ చితంబరనటేశ్వరస్వామి


బతుకమ్మబండలో పూజలు చేస్తున్న భక్తులు

జగద్గిరిగుట్టలో..

జీడిమెట్ల, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : జగద్గిరిగుట్ట డివిజన్‌లోని గుట్టపై వెలిసిన శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జునస్వామి భ్రమరాంబికేతమ్మ ఆలయంలో 39వ కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఒగ్గు కళాకారులు నిర్వహించారు. ఈ మహోత్సవానికి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ నిధుల్లో నుంచి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలను విడుదల చేయిస్తానని ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట, సూరారం కార్పొరేటర్లు జగన్, సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, శేఖర్‌యాదవ్, రుద్ర అశోక్, విజయ్‌రామిరెడ్డిలు పాల్గొన్నారు.


కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

సూరారంలో..

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సూరారం డివిజన్‌లోని పలు శివక్షేత్రాల్లో శివనామస్మరణంతో మారుమోగాయి. సూరారం శివాహిల్స్‌లో గల ఉమామహేశ్వరాలయంలో ఉదయం నుంచే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకొన్నారు. ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. శివరాత్రి ఉత్సవాల్లో పలువురు నాయకులు, ప్రముఖులు విచ్చేసి స్వామివారికి పూజలు నిర్వహించారు. పూజల్లో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, యువనేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు కేపీ విశాల్‌గౌడ్, కార్పొరేటర్లు, భక్తులు పాల్గొన్నారు.


శివరాత్రిని పురస్కరించుకొని కోలాటం ఆడుతున్న మహిళా భక్తులు


ఉమమహేశ్వరాలయం వద్ద ప్రధాన రహదారిలో ఏర్పాటుచేసిన కమాన్


డస్ట్‌తో కుత్బుల్లాపూర్ సర్కిల్ గేటు దిమ్మెలను నిర్మిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనుల్లో నాణ్యత కరువు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిదిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపాలు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్నాయి. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుంటున్న కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా పనులను చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నామమాత్రంగా నిఘా ఉండటాన్ని చూసుకుని పనుల్లో ఇసుక కలుపకుండా కేవలం డస్ట్‌తో నిర్మిస్తున్నారని, దీనివల్ల మూన్నాళ్లకే శిథిలమయ్యే అవకాశముందని ప్రజలు తెలుపుతున్నారు. అది కూడా ఏ మూలనో ఉన్న బస్తీలో కాదు.. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన గేటు దిమ్మెలనే సెలవు రోజుల్లో నిర్మించడంపై విమర్శలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు.


పూలు కొనుగోలు చేస్తున్న మహిళలు

శివరాత్రి సందర్భంగా పూల ధరలకు రెక్కలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి సందర్భంగా కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, సుచిత్రా, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్, షాపూర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. పండ్లు, పూల ధరలు విప రీతంగా పెరిగాయి. మూర రూ. 20లు లభించే పూల ధర, రూ.30 నుంచి 40 వరకు పెరిగాయి. ఉపవాసం ఉన్న ప్రజలు పండ్ల ధరలను చూసి, కొనుగోలు చేసే విషయంలో ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డజన్ రూ.50లకు లభించే అరటిపండ్లు రూ. 80లు, కేజీ యాపిల్ రూ.2 వందల నుంచి రూ.2వందల యాభై, ద్రాక్షపండ్లు కేజీ రూ.60నుంచి వంద రూపాయలకు చేరింది. దీంతో కొనుగోలుదారులు పండ్లను కూడా కొనలేని స్థితిలో ఉన్నామన్నారు.


కైలాష్ హిల్స్ ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో చేరిన మురుగునీరు

గుంతలకు మరమ్మతులు ఎప్పుడో?

- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

గాజులరామారం, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్ పరిధిలోని రహదారులు అధ్వానంగా మారాయి. ఖైసర్‌నగర్, దేవేందర్‌నగర్, మహదేవపురం చౌరస్తా, కైలాష్ హిల్స్ ప్రధాన రహదారుల్లో అడుగులోతు గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కైలాష్ హిల్స్ ప్రధాన రోడ్డులో మురుగునీరు పారుతూ గుంతలుగా మారినా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడంలేదని స్థానికులు తెలుపుతున్నారు. సమీపంలోని అపార్ట్‌మెంట్ యజమాని కావాలనే డ్రైనేజీ నీటిని రోడ్డుపైకి మళ్లిస్తున్నారని పేర్కొన్నారు. భారీ వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిందని ఖైసర్‌నగర్ వాసులు వాపోతున్నారు. మహదేవపురం చౌరస్తాలో కూడా ఇదే పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.

వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యం


సుజాత (ఫైల్)

చందానగర్, ఫిబ్రవరి, 26 (ఆంధ్రజ్యోతి): వృద్ధాశ్రమం నుంచి మహిళ అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఇందిరనగర్‌లో నివాసం ఉండే మున్నూరు నర్సింహులు తల్లి సుజాత (65).చందానగర్ జవహర్‌నగర్ కాలనీలోని అమ్మనాన్న వృద్ధాశ్రమంలో సుజాత ఉంటుంది. మంగళ వారం సాయంత్రం 4.30 గంటలకు ఆశ్రమం నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. బంధువులు, స్నేహితుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో నర్సింహులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కేపీహెచ్‌బీలో యువకుడు..


మహేష్

హైదర్‌నగర్, ఫిబ్రవరి26(ఆంధ్రజ్యోతి): ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీలో నివాసం ఉండే మేఘావత్ మహేష్ (22) ఈనెల 25వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన అతని సోదరుడు మహేష్ కనిపించక పోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో అతడు తన స్నేహితులను విచారించాడు. అయినా ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ప్రయాణికురాలి పుస్తెలతాడు చోరీ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రైలు ప్రయాణికురాలి బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని దొంగలు తస్కరించారు. కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని గుర్రంగూడకు చెందిన లోకేష్‌చారి కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కి కాచిగూడకు వస్తున్నారు. గద్వాల రైల్వే స్టేషన్ వద్ద తన భార్య మెడలోని 23 గ్రాముల బంగారు పుస్తెలతాడును గుర్తు తెలియని దొంగలు తస్కరించారు. దీంతో లోకేష్‌చారి కాచిగూడ రైల్వే పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం మహబూబ్‌నగర్ రైల్వే పీఎస్‌కు బదిలీ చేసినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు.

రజకుల సంక్షేమానికి సహకరిస్తాం: ఈటల


ఈటలను కలసిన రజకసంఘం నాయకులు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): దోబీఘాట్‌లో మౌలిక వసతులు కల్పించాలని కుత్బుల్లాపూర్ మడేలా రజక సేవా సంఘం సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సర్వే నంబర్ 79/1లో గత ప్రభుత్వం రజకుల సంక్షేమానికి ఎకరా స్థలాన్ని కేటాయించిందన్నారు. ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసుకొన్నామని, దోబీ ఘాట్‌లో కమ్యూనిటీ హాల్‌ను రజక వృత్తిదారుల అవసరాల నిమిత్తం మంజూరు చేయించాలని కోరారు. ఆయన స్పందిస్తూ త్వరలోనే ఎంపీ నిధుల నుంచి మంజూరు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు చంద్రం, ప్రధాన కార్యదర్శి మణిగొండ శంకర్, సంఘం సభ్యులు సింగారం మల్లేష్, రాములు, సభ్యులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేత

సీఎం రిలీఫ్‌ఫండ్ ఆపదలో ఉన్నవారికి సంజీవిని లాంటిదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటకు చెందిన నవీన్‌కుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన ఎల్‌ఓసీ పత్రాలను భూపతిరెడ్డి కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ ముదిరాజ్, విజయ్‌గౌడ్, సురేష్ పాల్గొన్నారు.

- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)


'నృత్య ఉల్లాసం' కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రాఘవరెడ్డి, సత్యవాణి, కళాకారుల నృత్యప్రదర్శన

చిన్ననాటి నుంచే వేదాలు నేర్పించాలి: సత్యవాణి

మియాపూర్, ఫిబ్రవరి26 (ఆంధ్రజ్యోతి): చిన్ననాటి నుంచే చిన్నారులకు వేదాలు నేర్పిస్తే వాదాలు ఉండవని ధర్మపురిక్షేత్రం ట్రస్టీ భారతీయం సత్యవాణి అన్నారు. బుధవారం మియాపూర్ దీప్తిశ్రీనగర్ శ్రీధర్మపురిక్షేత్రంలోని జ్యోతిర్మయి ఆత్మలింగేశ్వరుని దుర్గామల్లేశ్వరిస్వామి ఆలయ ప్రాంగణంలో స్వామివారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచే మహాన్యాస రుద్రాభిషేకంలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పరంపర సంస్థ గుడిగంటల కార్యక్రమంలో భాగంగా నృత్య ఉల్లాసం పేరుతో ప్రముఖ నాట్యకళాకారుడు ప్రవీణ్‌కుమార్ కళాబృందంచే ఆధ్యాత్మిక నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ పూర్వ అధ్యక్షుడు రాఘవరెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆధ్యాత్మిక శ్లోకాల పఠనం భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ, అంతరించిపోతున్న దేవాలయాలు అధ్యాత్మిక సంస్కృతికి పూర్వవైభవం తీసుకురావడానికి పరంపర సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాత్మిక వేత్తలు, భక్తులు పాల్గొన్నారు.

ఓపెన్ ప్లాట్లలో చెత్తను తరలించాలి

- వెదజల్లుతున్న దుర్వాసన
- ఇబ్బందుల్లో ప్రజలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి పలు కాలనీల్లోని ఓపెన్ ప్లాట్లతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. అందులో పెరుగుతున్న పిచ్చి మొక్కలతో పాటు ఇరుగు పొరుగు వారు పడవేసే చెత్తతో ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. తడి చెత్త కూడా వేయడంతో కుళ్లిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని స్థానికులు తెలుపుతున్నారు. ప్రధానంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి మాణిక్యనగర్ రోడ్ నంబర్ 9 ప్రారంభంలో ఉన్న ఓపెన్ ప్లాట్ చుట్టూ ప్రహరీ నిర్మించినప్పటికీ చెత్తను స్వచ్ఛ ఆటోల్లో వేయకుండా సదరు ప్లాట్‌లో పడేస్తున్నారు. అదే విధంగా రోడ్ నెంబర్ 6కు ఎదురుగా ఉన్న ప్లాట్‌లోనూ ఇదే పరిస్థితి. అంబేద్కర్‌నగర్ జానీ హోటల్ ఎదురుగా గల ఖాళీ స్థలంలోనూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. సదరు చెత్తను దోమలు ఆవాసాలుగా చేసుకుని గణనీయంగా పెరుగుతున్నాయని, దోమల వల్ల అనారోగ్యాలకు గురవుతున్నామని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


మాణిక్యనగర్‌లో ఖాళీ ప్లాట్ గేటు ముందు పడేసిన వ్యర్థాలు


అంబేద్కర్‌నగర్‌లోని ఖాళీ స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

కనిపించని అధికారులు

ఓపెన్ ప్లాట్లలో పేరుకుపోయిన చెత్తతో పాటు వ్యర్థాలను తొలగించాల్సిన బాధ్యత సంబంధిత పారిశుధ్య విభాగం అధికారులదని, కానీ వారు మా కాలనీకి వచ్చి పట్టించుకున్న పాపాన పోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీలో ఏమైనా అభివృద్ధి పనులు చేయాలంటే మాత్రం సంక్షేమసంఘం పట్టించుకోవడంలేదనే ఆరోపణలు లేకపోలేదు.

తొలగిస్తాం

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ సర్కిల్ వైద్యాధికారి కవితను వివరణ కోరగా.. ప్లాట్ యజమానులకు నోటీసులు అందజేసి పరిశుభ్రంగా చేసుకునేలా చూస్తామన్నారు. ఏది ఏమైనా వ్యర్థాలను తొలగించేందుకు కృషి చేస్తామన్నారు.


దీపోచంపల్లి గ్రామ పరిధి నర్సాపూర్ ప్రధాన రోడ్డు ఎక్సకవేటర్‌తో షెడ్డు కూల్చివేతలు


దుండిగల్ గ్రామంలో వెలిసిన షెడ్డును కూల్చి వేయించిన టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది

అక్రమ షెడ్లను కూల్చివేసిన అధికారులు

దుండిగల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ దుమ్మరపోచంపల్లి గ్రామ పరిధి నర్సాపూర్ రోడ్డు, మల్లన్న గుడి రోడ్డు పక్కన ప్రధాన రహదారికి ఆనుకొని కనీస అనుమతులు లేకుండా సంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ వ్యక్తి రెండు షెడ్లు నిర్మించడానికి పనులను కొనసాగిస్తున్నాడు. ఇదే తరహాలో దుండిగల్ గ్రామం ప్రభుత్వ బాలుర వసతి గృహం పక్కన మరొకరు షెడ్డును నిర్మిస్తున్నాడు. ఈ విషయమై కమిషనర్ వెంకటేశ్వర నాయక్‌కు ఫిర్యాదు అందింది. మంగళవారం ఆయన వాటిని పరిశీలించి, వెంటనే తొలగించాలని టీపీఓ సంజనను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు చైర్మన్లు తిరుపతి, రాము, వేణు ఎక్సకవేటర్ సహాయంతో ముందుగా నర్సాపూర్ ప్రధానరోడ్డులో ఉన్న షెడ్డును కొద్ది మేరకు తొలగించారు. ఆ తర్వాత నేరుగా దుండిగల్‌లో వేసిన షెడ్డును కూడా టీపీఓ దగ్గర ఉండి ఎక్సకలేటర్‌తో తొలగించారు.

ఇదిలా ఉంటే మంగళవారం నర్సాపూర్ రోడ్డులో కూల్చిన షెడ్డు విషయంలో నిర్మాణదారులు మాత్రం ఇక్కడ ఉండరు, ఇవన్నీ నేనే చూసుకుంటానని స్థానిక బీఆర్ఎస్ నాయకుడు రాజశేఖర్ యాదవ్ వచ్చి కూల్చివేతలను అడ్డుకున్నాడు. నేను ఇప్పుడున్న కమిషనర్‌ను కూడా కలుస్తాను కూల్చివేతలను ఆపాలని సిబ్బందిని కోరాడు. ఆ తర్వాత టీపీఓతో కూడా మాట్లాడాను, వెళ్లిపోవాలని రాజశేఖర్ యాదవ్ చైర్మన్లను అక్కడ నుంచి పంపించాడు.

మొన్న కూల్చివేతలు.. నేడు నిర్మాణాలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని చింతల్ ప్రధాన రహదారి నుంచి ఎల్లమ్మ దేవాలయం, సుధర్శన్‌రెడ్డినగర్, కాకతీయనగర్, శ్రీనివాస్‌నగర్, ప్రసూననగర్ తదితర కాలనీలలో రోడ్డును ఆక్రమించి అరుగులు, చిరు వ్యాపారాలు చేసేలా దిమ్మెలు నిర్మించడంతో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. వాహనదారుల ఫిర్యాదుతో స్పందించిన కుత్బుల్లాపూర్ సర్కిల్ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు గత శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పోలీసుల బందోబస్తులో ఆక్రమణలను జేసీబీలతో కూల్చివేశారు.

రెండు రోజులు తర్వాత నిర్వాహకులు కూల్చివేసిన దిమ్మెలు, అరుగులను మరలా నిర్మిస్తున్నారు. నిర్మాణాలు పూర్తయితే సమస్య మళ్లీ పునరావృతం అవుతుందని, అధికారులు స్పందించి మరోసారి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


సుదర్శన్‌రెడ్డినగర్‌లో నిర్మించిన అరుగులు

ఆటోల తిష్ట.. రోడ్డు దాటేదెట్లా?

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై ఆటోలను ఇష్టానుసారంగా నిలుపుతుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ప్రజలు తెలుపుతున్నారు. ప్రధానంగా హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్‌తో పాటు చింతల్ నుంచి షాపూర్‌నగర్ వెళ్లే రోడ్డు సిగ్నల్ వద్ద రోడ్డుపైనే ఆటోలను నిలుపుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయంలో ఆటోల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం వాటిల్లుతోందని ప్రయాణికులు తెలుపుతున్నారు. ఆటోలను రోడ్డుపై నిలుపకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ప్రజలు కోరుతున్నారు.



చింతల్‌లోని పాదచారుల సిగ్నల్ వద్ద